విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 14 సెప్టెంబరు 2025 8 పేజీలు

గుంటూరు జిల్లా కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా ఏ.తమీమ్ అన్సారియా ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో తమీమ్ అన్సారియ గుంటూరు జిల్లా కలెక్టర్‌గా నియమింపబడ్డారు. కలెక్టర్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశమిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు -మిగతా 2 లో ...

పల్నాడు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృతిక శుక్లా

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యం గా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు.స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరుగా కృతిక శుక్లా శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. 2016-18 కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టరుగా పల్నాడు ప్రాంతంలో -మిగతా 2 లో ...

కృష్ణా జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం శనివారం చేపట్టిన ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా కృష్ణా ఎస్పీ బదిలీ అయ్యారు. కృష్ణాజిల్లాకు ఎస్పీగా వాసన విద్యాసాగర్ నాయుడు నియమితులయ్యారు. ఈయన ఏ కోచింగ్ లేకుండానే 24 సంవత్సరాలకే ఐపీఎస్ అయ్యారు. సివిల్స్‌లో 101 ర్యాంకు సాధించారు. ఈయన అన్నమయ్య జిల్లా నుంచి కృష్ణాజిల్లాకు ఎస్పీగా వస్తున్నారు.

ఆపరేషన్ బుడమేరు నిర్లక్ష్యం

చవతితల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం

ఈ నెల 16న మహా ధర్నా

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరుకు వరద వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న నేటి వరకు బుడమేరు వరద ముప్పు నివారణ చర్యలు అరకొరగా సాగుతున్నాయని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పేర్కొన్నారు. శనివారం దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలవనరుల శాఖ సమావేశం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాగునీటి కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చకచకా పనులు సాగుతాయని 9 వేల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు. ఈ కేటాయింపుల్లో ఎక్కడ కూడా బుడమేరు ప్రస్తావన లేకపోవడం గమనార్హం విచారకరం రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని సాగునీటిని తాగునీటిని ప్రజలకు అందజేయాలని కోరుతూ రూ.9వేల కోట్ల ముఖ్యమంత్రి కేటాయించిదని అన్నారు. ఈ కేటాయింపు లో బుడమేరు వరద ముంపునివారణ చర్యల పట్ల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. 167 కిలోమీటర్ల బుడమేరు ప్రవాహ వేగాన్ని క్రమబద్ధీకరించడానికి ఆధునీకరణకు కనీసమైన నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం. కేవలం కొండపల్లి వద్ద గైడ్ వాల్ ను కట్టి రెగ్యులేటర్ వద్ద లాకులు రిపేరు వరకే పరిమితం చేశారన్నారు. నిధుల నిధుల కొరత పేరుతో బుడమేరు ముంపు నివారణ చర్యలు చేపట్టలేదు తక్షణమేబుడమేరు అమలుకు రూ 5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. విజయవాడ దుఃఖదాయనిగా పేరుగాంచిన బుడమేరు నగరాన్ని ముంచివేసి సగభాగం 32 డివిజన్లు పూర్తిగా నీటిలో మునిగి పది రోజులపాటు ప్రజల నరకయాత్ర అనుభవించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించి ఆపరేషన్ బుడమేరు ను అమలు చేస్తామని ప్రకటించారని ఈనాటి వరకు ఆపరేషన్ బుడమేరు ప్రస్తావన లేకపోవడం బాధకరమన్నారు. ఆక్రమణ తొలగిస్తామని ప్రకటించకపోవడం ప్రభుత్వ డొల్లతనాన్ని తెలియజేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ న్యూ ఆర్ ఆర్ పేట లో పర్యటిస్తూ బుడమేరు వరద నీటి వలన అతిసారవ్యాధి ప్రబలిందని అభిప్రాయాన్ని వెలిబుచ్చటం రోగం ఒకటైతే చికిత్స మరోకటిగా అన్నట్లుగా ఉంది తాడి చెట్టు ఎందుకు ఎక్కవురా అంటే దూడ గడ్డి కోసం అన్న చందంగా ఉందన్నారు. బుడమేరు వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టకుండా కార్యాచరణ -మిగతా 2 లో ...

అమరజీవుల త్యాగ స్ఫూర్తి కొత్త తరాలకు మార్గదర్శి

సీపీఐ గుంటూరు జిల్లా కార్యదరద్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అమరజీవుల త్యాగ స్ఫూర్తి కొత్త తరాలకు మార్గదర్శి అని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శారదాకాలనీ స్థూపం సెంటర్ వద్ద అమరజీవి కామ్రేడ్ మామిళ్లపల్లి మాలకొండయ్య 42వ వర్ధంతి, అమరజీవి కామ్రేడ్ గుర్రం బ్రహ్మయ్య 44వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా నాయకుల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. పేద, బడుగు, బలహీన, పీడిత ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు కామ్రేడ్ మామిళ్లపల్లి మాలకొండయ్య అని కోటా మాల్యాద్రి గుర్తుచేశారు. ప్రజా ఉద్యమాలలో అగ్రగామిగా నిలిచి, జైలుశిక్షలనూ అనుభవించిన ఆయన, సంజీవయ్యనగర్, శారదా కాలనీ, మాలకొండయ్య కాలనీల నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా, నగరంలో ఉత్తమ కమ్యూనిస్టు నాయకుడిగా -మిగతా 2 లో ...

డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం

ముందు జాగ్రత్తగా ఫుడ్ అవుట్‌లెట్ల మూసివేత: కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని న్యూ రాజరాజేశ్వరిపేటలో ప్రతి ఇంటికీ మినరల్ వాటర్ అందిస్తున్నామని.. ప్రజలు కూడా అధికారులు, సిబ్బంది చేస్తున్న సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం కలెక్టర్ న్యూ జీజీహెచ్‌ను సందర్శించి డయేరియా బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. భయపడాల్సిన పనిలేదంటూ భరోసా -మిగతా 2 లో ...

గుంటూరు అభివృద్ధికి ప్రణాళికలు

రూ.125 కోట్ల నిధులకు ప్రతిపాదనలు .. మంత్రి నారాయణతో ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరును మరింత అభివృద్ధి పరచేందుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు స్ట్రాంగ్ వాటర్ డ్రెన్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు గాను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో స్థానిక ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, రామాంజనేయులతో కలిసి ఆయన తన క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా రూ.48 కోట్లతో ప్రారంభం కానున్న ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను తాత్కాలికంగా ఆపి, ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు మరో రూ. 70 కోట్ల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రెన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. వెరసి రూ.128 కోట్ల వ్యయంతో ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లను -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జిల్లా కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా బాధ్యతలు

హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఎక్కువ క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రాధాన్యానిచ్చి ప్రజల సమస్యలను తెలుసుకొని, అర్థం చేసుకొని, సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు వేగవంతంగా పూర్తిచేయడం, జిల్లా స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం జిడిపిని పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ చేపడ్తానన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, మీడియా ప్రతినిధులు మీ అందరి సలహా సహకారం తో కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి మనస్ఫూర్తిగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, డీఆర్వో ఖాజావలి, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృతిక శుక్లా

విరివిగా చేసిన పర్యటనలు తనకు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్, సూరజ్, డి ఆర్వో మురళి, ఆర్డీవో మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరుణ్ బాబు, పలువురు జిల్లా అధికారులు నూతన కలెక్టర్ కృతిక శుక్లాకు ఘన స్వాగతం పలికారు.

కలెక్టరేట్‌లో అధికారులతో తొలి సమావేశం

జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన వెంటనే జిల్లాలోని పలువురు అధికారులతో కలెక్టర్ కృతికాస్తుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పరిపాలనలో తీసుకోబోయే దిశ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించాల్సిన పలు అంశాలపై స్పష్టమైన సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అర్థం చేసుకోవడంలో అధికారుల నుండి స్పష్టమైన వైఖరి అవసరమని సూచించారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, దరఖాస్తులు, కేసులను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. సమస్యలను సగటు దృష్టితో కాకుండా, మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆమె నొక్కి చెప్పారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ కి చెందిన అంశాల గురించి సంబంధిత అధికారులు పౌర సేవలు అందించే క్రమంలో మెరుగైన పనితీరు చూపాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

అమరజీవుల త్యాగ స్ఫూర్తి కొత్త తరాలకు మార్గదర్శి

ఎదిగారని కొనియాడారు. కాకుమానువారితోటలో సీపీఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన గుర్రం బ్రహ్మయ్య పేటలో ప్రజాదరణ పొందిన నేత అని, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ పనిచేశారన్నారు. 44 ఏళ్ల క్రితం మోటారు సైకిల్ ప్రమాదంలో ఆయన మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి పెద్ద నష్టం అని మాల్యాద్రి పేర్కొన్నారు. శారదా కాలనీ వాసులకు బి-ఫారాల స్థానంలో రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, మార్జిన్‌లో నివసిస్తున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వెల్ఫేర్ సెంటర్‌ను పునరుద్ధరించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఈ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలన్నారు. సీపీఐ పోరాట ఫలితంగా 14 ఎకరాల్లో 6 ఎకరాలు జనరల్ హాస్పిటల్‌కు కేటాయించారని, కానీ నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాస్పిటల్ నిర్మాణం చేపట్టడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్, లేబర్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యాలయం నిర్మాణం కోసం చర్యలు వేగవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం ముగింపులో శారదా కాలనీ ఆర్చ్ సెంటర్‌లో అమరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, 48వ డివిజన్ శాఖ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు, 50వ డివిజన్ శాఖ కార్యదర్శి దండు రవి, మామిళ్లపల్లి మాలకొండయ్య పెద్ద కుమార్తె, సీపీఐ మాజీ కౌన్సిలర్ డాక్టర్ మామిళ్లపల్లి అరుణ, చిన్న కుమార్తె గౌరీ, అల్లుడు సంతోష్ కుమార్, కోడలు మామిళ్లపల్లి వేదవాని, మామిళ్లపల్లి సుబ్బరాయుడు, మోహన్ రావు, కొండలరావు, మామిళ్లపల్లి మాల్యాద్రి, నరసింహ రావు, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, మునెమ్మ, రమణమ్మ, మచ్చ రవి, చెరుకూరి శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అమరుల విగ్రహానికి నివాళులు అర్పించారు.

ఆపరేషన్ బుడమేరు నిర్లక్ష్యం

ప్రకటించకుండా నిధులు కేటాయించకుండా ఆపరేషన్ బుడమేరుఅమలు చేస్తామని ప్రకటించటం నిధులు కేటాయింపులు లేకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి కనపడుతుందన్నారు. ఈ నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ సెప్టెంబర్ 16వ తేదీన జరిగే మూడు జిల్లాల బాధితుల ధర్నాను జయప్రదం చేయవలసిందిగా దోనేపూడి శంకర్ కోరారు. పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని శిథిల నగరంగా మారుస్తున్నారని నగరాన్ని గ్రేటర్ విజయవాడ గా అభివృద్ధి చేసి అభివృద్ధి పథంలో పురోగమించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణ జిల్లాలో ఒక్క గండి కూడా పూడ్చలేదని కేవలం మాటలతో కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ సంవత్సర కాలం గడిచిన బుడమేరు నగరాన్ని అతలాకుతలం చేసిన ఈనాటి వరకు విజయవాడ నగరంలో ఆక్రమణ తొలగించే కార్యక్రమం చేపట్టలేదన్నారు. బుడమేరు ముంపు నివారణ చర్యలు ప్రతికా ప్రకటనలతో కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఇప్పటికీ బుడమేరు ప్రమాదం పొంచి ఉండటం పట్ల భయపడుతున్నారని తెలిపారు. తక్షణమే ఆక్రమణలు పూ డికలు తొలగించి బుడమేరు సామర్థ్యాన్ని పెంచి ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని ఈ సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా యువజన సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి లంక గోవిందరాజులు , నగరపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం

కల్పించారు. అనంతరం ఆర్ఆర్‌పేటలో పర్యటించి ప్రజలకు స్వయంగా డయేరియాపై అవగాహన కల్పించారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని, అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా కేసుల ట్రాకింగ్‌తో పాటు సకాలంలో వైద్యం అందించే విషయంలో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరిలోనైనా రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే వారిని ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి, వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఫుడ్ అవుట్‌లెట్లను మూసివేసినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక కరపత్రాల ద్వారా అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి డయేరియాపై అవగాహన కల్పిస్తున్నారని, ప్రజలు ఈ సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అయితే జాగ్రత్తగా ఉండాలని ఏ సహాయం కావాలన్నా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ 91549 70454 నంబరుకు కాల్ చేయొచ్చని కలెక్టర్ తెలిపారు.

గుంటూరు అభివృద్ధికి ప్రణాళికలు

చేపడితే గుంటూరు శివారు ప్రాంతాల్లో రాకపోకల ఇబ్బందులు పూర్తిగా పరిష్కారం అవుతాయని సమీక్షలో చర్చించారు. ఇందుకు మంత్రి నారాయణ కూడా సుముఖత వ్యక్తం చేశారు. అలాగే అమృత్ పథకం ద్వారా చేపడుతున్న గోరంట్ల ట్యాంక్ పనులను కూడా వేగవంతం చేయాలని, అమృత్ 2.0 టెండర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, సిఆర్డిఏ ఇంజనీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునర్నిర్మించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునర్ నిర్మించాలని, భవన నిర్మాణ కార్మికు లకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని, ఈ నెల 15వ తారీఖు నాడు విజయవాడలోని లేబర్ కార్యాలయానికి భవన నిర్మాణ కార్మి కులు పెద్ద ఎత్తున తరలిరావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వేముల దుర్గారావు కోరారు. శనివారం ఉండవల్లి సెంటర్లోని భవన నిర్మాణ కార్మి కుల అడ్డాల్లో భవనిర్మాణ కార్మికుల కరప త్రాలు పంపిణీ చేస్తూ, గ్రూపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారి నప్పటికీ భవన్ నిర్మాణ కార్మికుల బతుకు లు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ కార్మికులసంక్షేమాన్ని ఎవరు అధికారంలో ఉన్న విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంక్షేమ బోర్డ్ సాధన కోసం సాగుతున్న ఉద్య మంలో ఉండవల్లి సెంటర్లోని భవనిర్మాణ కార్మికులందరూ ఈ నెల 15న చలో విజయవాడకు తరలిరావాలని దుర్గారావు కోరారు. ప్రకాష్ నగరు మహానాడు సుంద రయ్య నగరు తాడేపల్లి నులకపేట తదితర ప్రాంతాల్లో భవనిర్మాణ కార్మిక సంఘం కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నారిన నాగేశ్వరరావు, తాడేపల్లి నాయకులు కోట బాబురావు, విశాస్త్రి, ప్రభాకరు, ఖాజావలి, భుజంగరావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

షా జహూర్ ముషాఫిర్ ఖానా ప్రైవేటీకరణ విరమించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): షా జహూర్ ముసాఫిర్ ఖానా ప్రైవేటీకరణ విరమించుకోవాలి ఎంసీపీఐ(యు) పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాదర్‌బాషా అన్నారు. శనివారం విజయవాడ పంజాసెంటర్‌లోని ముసాఫిర్ ఖాన వద్ద ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముసాఫిర్ ఖానను ఈ వేలం పేరుతో ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధం అయిందన్నారు. ఈనెల 15వతేదీన ఈ వేలం జరుగుతోందని తెలిపారు. ముసాఫిర్ ఖాన ప్రైవేట్ వ్యక్తుల చేతులో వెళితే పేద ప్రజలు ముసాఫిర్ ఖాన (కళ్యాణమండం)లో పేద ప్రజలు పెళ్లిళ్లు చేసుకోలేని పరిస్థితి ఉంటుంద న్నారు. ముసాఫిర్‌ఖాన పేద ప్రజల ఆస్తి అని, ఇది ఏ రాజకీయ పార్టీ ఆస్తి కాదని చెప్పారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) చొరవ చూపాలన్నారు. ముసాఫిర్‌ఖాన ఈ వేలం పేరుతో ప్రైవేటీకరణ చేస్తే స్థానికులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ సలీం, జిల్లా కమిటీ సభ్యులు షేక్.అజాజ్, సయ్యద్ సుభానీ, నెమలిపురి చంద్రశేఖర్, సయ్యద్ అజీజ్, వాహీద్, ముక్బాల్, ఫారూక్, సమద్, అజ్మి, యూసుఫ్, మున్నా, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో మెగా లోక్ ఆదాలత్

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ ఇంచార్జ్ జడ్జి ఆర్ ఆశీర్వాదం పాల్ శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ ను వినుకొండ కోర్టు నందు నిర్వహించినారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ పడిన ప్రామిసరీ నోట్ , చెక్ బౌన్స్ , మనోవర్తి, భార్య భర్త తగాదాలు, గృహ హింస, తగాదాలు, ప్రైవేట్ కంప్లైంట్స్, ప్రి లిటిగేషన్ కేసులు, ఎక్సైజ్ కేసులు,పెట్టి కేసులు,మరియు ఇతర కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ. లోక్ అదాలత్ ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. చట్టాల గురించి అవగాహన కలిగి వుండాలి అని, చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్ లా చుట్టూ,కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దు అని, రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు.సమస్యలను సామరస్యముగా రాజీ పద్ధతులలో పరిష్కరించుకోవాలి అని,వివాదాలకు దూరంగా ఉండాలి అని, చట్టల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. మొత్తం సుమారు 372 రాజీ పడిన సివిల్, క్రిమినల్, పి ఎల్ సీ, చెక్ బౌన్స్, మెయిన్టెనేన్స్, పెట్టి కేసులు, కేసులు ఈ మెగా లోక్ అదాలత్‌లో పరిష్కరించి రూ.90 వేలు కక్షి దారులకు ఇప్పించినట్లు న్యాయమూర్తి ఆర్ ఆశీర్వాదం పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,పోలీసులు, కోర్టు సిబ్బంది,లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

'లూలూ'కు ఇచ్చిన భూములను సైన్స్ పార్కుగా అభివృద్ధి చేయాలి

సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ సెంటర్లో ఉన్న ప్రభుత్వ భూమి సైన్సు పార్కుగా అభివృద్ధి చేయాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి రామచంద్ర జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూములు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజల కోసం వినియోగించాల్సిన అత్యంత విలువైన ప్రభుత్వ భూములను నిష్పాచారంగా తమకు అనుకూలమైన ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం నేటి పరిపాటికా మారింది. ఈ చర్యలో భాగంగా రాష్ట్రంలో అత్యంత కీలకమైన విశాఖ నగరంలోని బీచ్‌రోడ్‌లోని 13.74 ఎకరాల భూమిని లేకుండా ఏకపక్షంగా లూలూ కార్పొరేట్ వ్యాపార సంస్థకు చేస్తూ నిర్ణయం తీసుకుందని, లూలూ అనేది ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ అబుదామీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వేల కోట్లు వ్యాపారం సాగించే ప్రైవేట్ సంస్థ ఈ సంస్థకు విశాఖ నగరంలో వాల్తేరు లోని హార్బర్ పార్కు వద్ద ఆరు బీచ్ ఎదురుగా సుమారు రూ.3,500 కోట్ల విలువైన 17.74 ఎకరాల అంటే శ్రేష్టంగా అనుకోని ఏపీ పరిశ్రమల శాఖ బిచేసిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములు లాలుకు అప్పగించకుండా విద్యార్థులకు సైన్సు పార్కు వినియోగించుకోవాలని రామచంద్ర జోషి విజ్ఞప్తి చేశారు.

ఎయిడ్స్ ప్రచార రథం ప్రారంభం

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద జిల్లా వైద్య శాఖ కార్యాలయం మరియు దిశ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ. వెంకట్రావు, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి పాల్గొని హెచ్ఐవి ప్రచార రథానికి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. హెచ్ఐవి ఎయిడ్స్ ప్రచార రథం ద్వారా వీటిపై ప్రభుత్వం అందిస్తున్న చికిత్స సేవలపై సందేహాలను తొలగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వై. శశికళ, గైడ్ ప్రోగ్రాం మేనేజర్ డి. ప్రశాంతి, కృష్ణ యువజన సంక్షేమ సంఘం ప్రోగ్రాం మేనేజర్ అరుణ్ కుమార్, అంకిత ప్రోగ్రాం మేనేజర్ ఎం. అరుణ కిరణ్, సపోర్ట్ సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సి. హెచ్.అరవిద్‌నాథ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం శనివారం మధ్యాహ్నం రామవరప్పాడు రైల్వేస్టేషన్ మధ్య ఉన్న రైల్వే ట్రాక్‌పై సుమారు 50 సంవత్సరాలు ఉన్న వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి ఎత్తు 5.9తో చామనఛాయ రంగు కలిగి ఉన్నాడు. శరీరంపై తెలుపు రంగుపై నీలంగు చెక్స్ ఉన్న ఫుల్‌హ్యాండ్ షర్టు, సిమెంట్ కలర్ ఫ్యాంట్ ధరించాడు. షర్టు కలర్ వెనుక భాగంలో ఎస్ఎస్ టైలర్స్ విజయవాడ 9550222690 స్టికర్ ఉంది. అంతకుమించి వివరాలు లభ్యం కాలేదు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివరాలు తెలిస్తే విజయవాడ రైల్వే పోలీస్ స్టేషన్లో 9440627544, 9441469287లో సంప్రదించాలన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో పాము కలకలం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్ స్టేషనులో శనివారం కట్ల పాము ప్రవేశించి కలకలం సృష్టించింది. పోలీస్ స్టేషన్ వెనక భాగం నుంచి తీసి ఉన్న ద్వారం నుంచి ప్రవేశించిన పాము ఎస్ఐ చాంబర్లో ప్రవేశించి, కుర్చీ స్టాండ్ పైకి చేరింది. సిబ్బంది దానిని చంపడంతో ఊపిరిపీల్చుకున్నారు.

అతిసార నివారణకు అవగాహన కల్పించండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అతిసార నివారణకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. వివిధ శాఖాధికారులతో కమిషనర్ శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు నగర ప్రజలందరికీ అతిసారా నివారణపై అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు, నీరసం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రథమ చికిత్స కేంద్రంలో సంప్రదించాలన్నారు.

అతిసారా నివారణకు శుభ్రమైన కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని, నీరు నిల్వ లేకుండా వాడుకునే మంచినీటికి మూతలు తప్పనిసరిగా ఉంచాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే కలుషిత నీరు, బయట వండిన అశుభ్ర ఆహారం తినకూడదని, ఎలాంటి సందేహాలున్నా సమాచారం లేదా సహాయం కోసం ఎన్టీఆర్ జిల్లా కంట్రోల్ రూమ్ 9154970454 నంబరులో సంప్రదించాలని తెలిపారు. అనంతరం కమిషనర్ ఆదేశాల మేరకు నగర పరిధిలోని ప్రతి ఇంటికి సిబ్బంది వెళ్లి అతిసారా నివారణపై అవగాహన కల్పించే కరపత్రాలు అందించి, మైకు ద్వారా ప్రచారం చేసి, వారికి ఆరోగ్య సర్వే నిర్వహించారు. మరోవైపు ప్రతి ఇంటికి తాగునీరు బబుల్స్ సరఫరా చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

సంక్షేమ బోర్డు చైర్మన్ కలిసిన బీసీసి నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావును భవన నిర్మాణ కార్మిక సంఘం నాయ కులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. శనివారం లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటసుబ్బయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సోనరాజు, విజయవాడ నగరంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బేవర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చీరల రామస్వామి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటరమణ తదితర నాయ కులు కలిచారు. ఈ సందర్భంగా పి సత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం రోజుల నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారన్నారు.

సమాచార హక్కు చట్టం ద్వారా బోర్డులోని డబ్బులును క్లైమ్‌లను పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సలహా మండలి వేయాలని కోరారు..ఇటీవల గత రెండు నెలలుగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయానికి 3 వేల కార్డులు, ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి 2500 పోస్ట్ కార్డులు చేరడం జరిగిందన్నారు. ముఖ్యంగా 46 వేల పెండింగ్ క్లైమేల కోసం 110 కోట్లు డబ్బులు రిలీజ్ చేస్తామని హామీని ఇంతవరకు కార్యచరణ జరగలేదన్నారు. ఈ త్వరలోనే పెద్ద పోరాటానికి రాష్ట్ర కమిటలో చర్చించి నిర్ణయం తెలియజేస్తామని తెలిపారు.

గుంటూరు కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ.తమీమ్ అన్సారియాని శనివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గుంటూరు జిల్లా, నగర కమిటీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు జిల్లా అభివృద్ధి కోసం జర్నలిస్టుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భరోసా ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ మీడియా సమాజానికి అద్దం లాంటిదని, జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికా ప్రతినిధుల సహకారాన్ని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎన్ మీరా, కె.రాంబాబు, గుంటూరు నగర అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకయ్య, కార్తీక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యుడు పరశ్యామ్ నామక్, నగర ఉపాధ్యక్షులు ఎ.వీరభద్ర రావు బి.వెంకటేశ్వరరావు, నగర కోశాధికారి షేక్ సుభాని, సహాయ కార్యదర్శులు కె.సుజి బాబు, జి.అప్పారావు, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, కోటి, పవన్ నాయుడు, మణి, నాగ, సీనియర్ జర్నలిస్టులు వెన్నపూజ దశరథ రామిరెడ్డి, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాట్లు

నిర్లక్ష్యం కనిపిస్తే ఇంజనీరింగ్ అధికారులదే బాధ్యత

ఆకస్మిక తనిఖీల్లో అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: దసరా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని, నిరంతర పర్యవేక్షణతో ఏర్పాట్లను పూర్తిచేసి ఉత్సవాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ దేవస్థాన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను శనివారం కలెక్టర్ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన తనిఖీలు దాదాపు 4 గంటల పాటు కొనసాగాయి. ఇంద్రకీలాద్రి, పరిసర ప్రాంతాల్లో ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అణువణువూ పరిశీలించి కార్యనిర్వహణ అధికారి, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లు, ప్రసాదాల తయారీ, తాగునీటి సరఫరా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలు తదితరాలను పరిశీలించారు. తొలుత ఘాట్ రోడ్డు నుంచి ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించి సూచనలు చేశారు. క్యూలైన్లపై వేసిన షేడ్స్ పైకి ఉండేలా చూసి వాటిని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. సంస్కృతీ సంప్రదాయాల ఔన్నత్యం వెల్లివిరిసేలా.. భక్తిభావం ఉప్పొంగేలా దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయడం జరుగుతుందని.. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. భక్తుల ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు ప్రణాళిక ప్రకారం సరైన విధంగా ఉండేలా.. ఆధ్యాత్మిక శోభతో అలంకరణ ఉండేలా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆలయ కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్, పోలీస్ అధికారులు రామకృష్ణ, దుర్గారావు, ఆలయ ఇంజనీర్లు కేవీఎస్ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు, ఇతర ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోండి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్లలో గుర్తింపులేకుండా నిర్వహిస్తున్న కేంబ్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్ డిమాండ్ చేశారు. పాఠశాల వద్ద శనివారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎలాంటి అనుమతి లేకుండా నర్సరీ నుంచి 9వ తరగతి వరకు కేంబ్రిడ్జ్ పాఠశాల నడపటం ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించడమేనని, జానపాడు రోడ్ వాసవి కమర్షియల్ కాంప్లెక్స్ షాపుల మధ్యలో పాఠశాలను నిర్వహించ డమే అందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించ కుంటే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిరసనలో ఎస్ఎఫ్ఐ పిడుగురాళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు రోహిత్, అలతఫ్, రామకృష్ణ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Mahesh Kumar Malpani S/o. Late Shankarlal Malpani residing at # 60-16-6, Sarvani Towers, B-Block, Siddhartha Nagar, Vijayawada-10. My name was wrongly mentioned in my son **Hrishikesh Malpani** X Class Certificate as **Mahesh Malpani** instead of **Mahesh Kumar Malpani** issued by Central Board of Secondary Education. I request to modify my name as **MAHESH KUMAR MALPANI** in the X Class Certificate at the earliest.

భారీవర్షంతో స్తంభించిన జనజీవనం

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో శనివారం మధ్యాహ్నం భారీవర్షం కురవటంతో విస్సన్నపేట మండలంలో జనజీవనం స్తంభించింది. మధ్యాహ్న సమయంలో ప్రారంభమైన వర్షం సుమారు రెండున్నర గంటలపాటు నిరాటంకంగా కురవటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విస్సన్నపేటలోని చింతకుంట, తిరుపతమ్మపేట, రాజీవ్‌నగర్ ప్రాంతాలతోపాటు వివిధ ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. మురుగుకాలువల నిర్వహణలో లోపం కారణంగా పుల్లేల రోడ్డు టీచర్స్ కాలనీలోని మాజీ సర్పంచి పల్లిపాం లక్ష్మయ్య ఇంటితో సహా పలు గృహాలు నీటమునిగాయి. మండలంలోని కొండపర్వ ఎర్రచెరువు అలుగువాగు పొంగటంతో నీరు విస్సన్నపేట-నూజివీడు ప్రధాన రహదారిని ముంచెత్తింది.

జలమయమైన కూచిపూడి సెంటర్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో శనివారం మధ్యాహ్నం నుంచి రెండు గంటలకు పైగా కురిసిన కుండ పోత వర్షానికి కూచిపూడి.-పెదపూడి సెంటర్ జలమయమైవాగులను తలపింపజేసింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది పునరుద్ధరించడం లో నిమగ్నమైనారు.

లోక్ అదాలత్‌లో 346 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లాలోని మొవ్వ న్యాయస్థానం లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 346 కేసులను పరిష్కారం చేశారు. రాజీమార్గమే రాజమార్గమని న్యాయ సేవాధికారసంస్థ ఛైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ స్వర్ణలతవల్లా మార్కు ఇచ్చిన పిలుపుతో న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులుస్పందించడంతో 346కేసులురాజీపడ్డారు. న్యాయస్థాన పరిధిలోని కూచిపూడి, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సిబ్బంది, న్యాయవాదులు హాజరయ్యారు.

రూ.19.30 కోట్ల పనులు పరిశీలన

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో నరేగా పథకంతో 2024 ఆగస్టు నుంచి 2025 సెప్టెంబరు వరకు నిర్వహించిన రూ.19,30,29,839 పనులు శుక్రవారం నిర్వహించిన ప్రజావేదిక సభలో పరిశీలన చేశామని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము తెలిపారు. మొత్తం 12 పంచాయతీల్లో 1360 పనులను నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పనుల్లో పాల్గొన్న కూలీలకు వేతనంగా రూ.14,55,58,893 మొత్తం నగదుగా చెల్లించగా, మెటీరియల్ నిమిత్తం రూ.4,74,70,946 మొత్తం ఖర్చయినట్లు గుర్తించామన్నారు. పీడీ రాము అధ్యక్షతన జరిగిన ఈ సభలో డీపీవో బాలాజీ, ఏపీడీ కె.పార్థసారథి, డీడీఏ రామ్ ప్రతాప్, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, ఎస్ఆర్పీ తులసీనాయక్, పూర్వపు, ప్రస్తుత ఏపీవోలు అనూరాధ, రామారావు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో 145 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన 59 లక్షల 16 వేల 585 రూపాయల విలువచేసే సి.యం.ఆర్.ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఇచ్చారు.

విస్సన్నపేట మండలంలో ఎమ్మెల్యే కొలికపూడి పర్యటన

విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలంలో శనివారం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పర్యటించారు. ముందుగా జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో సాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కొండపర్వ గ్రామానికి చేరుకుని, గ్రామ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మండలపార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, నాయకులు ఎన్.టి.వెంకటేశ్వరరావు, నెక్కళపు వెంకటేశ్వరరావు, మట్టా వేణుగోపాల రావు, వీరమాచినేని అమరేంద్రప్రసాద్, నందమూరి శ్రీరామచంద్ర, మురుగుల ప్రసాద్, పులపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను, వెంటనే విడుదల చేయాలని, 12వ పీఆర్సీ కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని, సి.పి.ఎస్.ను రద్దు చేసి తక్షణం మెమో నెంబర్ 57ను అమలు చేయాలని, బకాయిలను చెల్లించాలని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజాను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈనెల 17 వరకు నిర్వహించే నిరసన వారం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన శనివారం వినతి పత్రాన్ని ఇచ్చారు. మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు ఏపీటీఎఫ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.వి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బండారు మాణిక్యాలరావు, మండల ఉపాధ్యక్షులు లంకపల్లి శ్రీనివాస రావు, సూరిశెట్టి శ్రీనివాస్ నెహ్రూ, ఉపాధ్యాయురాలు మైథిలి, ఎల్ ఎఫ్.విశ్రాంత హెచ్ఎంలు సిహెచ్. అనురూప తదితరులు వినతి పత్రం అందజేశారు.

గాయత్రి మందిరం కమిటీ అధ్యక్షుడిగా కె.వి.ఆర్ కిషోర్

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం గాయత్రి మందిరం నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ కె.వి.ఆర్ కిషోర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నాదెళ్ల మోహన్, విష్ణుమూర్తి, కడియాల రవి, కంభంపాటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. కార్యదర్శిగా ఎస్.వి గోపాలకృష్ణ, కోశాధికారిగా జీవి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా ఎస్. రవికుమార్, కే. శివరామకృష్ణ, సుబ్బారావు, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్ శర్మ, సిహెచ్ బిబి శర్మ, న్యాయ సలహాదారుగా జి ఎస్ ఆర్ మూర్తి, గౌరవ సలహాదారులుగా ఎస్. వెంకటేశ్వర శర్మ, జి గోపాలకృష్ణ శర్మ, పిఆర్వోలుగా కే. శ్రీవత్స, వి.వి కృష్ణమోహన్, సభ్యులుగా రాధా కుమారి, శ్రీపాద, మరో 9 మందితో కమిటీ ఏర్పడింది.

అయ్యా బాబోయ్ కుక్కలు

రోడ్డుమీద ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

చిన్నారులు గాయపరుస్తున్న శునకాలు.. నియంత్రణ చేపట్టని అధికారులు

కుక్కల దాటికి గాయాలు, గుంపుగా రోడ్లపై కుక్కలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : అయ్య బాబోయ్ కుక్కలు అంటూ మండల ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మండలంలోని శునకాల బెడదతో మండల ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు రోడ్డుమీద ద్విచక్ర వాహనంతో ప్రయాణించాలన్న శునకాలు ఎక్కడ వెంబడించి కరుస్తాయో అని భయం గుప్పెట్లో బీతిల్లాల్చిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని మండల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా శునకాల దాటికి వారంలో పదుల సంఖ్యలో శునకాల కాటుకి ఆసుపత్రుల పాలు అవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని మండల ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వెళ్ళగక్కుతున్నారు.

పెదముత్తేవిలో సంకల్ప ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి సెక్టార్ పరిధిలోని పెదముత్తేవి లోని 3 అంగనవాడి కేంద్రాలు సంయుక్తంగా 1వ నెంబరు కేంద్రంలో సంకల్ప ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న హాజరై గర్భవతులకు, బాలింతలకు, కిశోర(కౌమార) బాలికలకు పలు సూచనలు ఇచ్చారు. కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఈ. శివ పార్వతి, అంగన్వాడీ వర్కర్లు కే మనీషా, జి వి సుబ్బులు, డి.అన్నిమ్మ లతోపాటు ఆశా వర్కర్లు, తల్లులు గర్భవతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోషకాహార ఎగ్జిబిషన్లో సర్పంచ్ నాగలక్ష్మి ప్రసన్నపరిశీలించారు.

నెల రోజులు పాటు పశువులకు టీకాలు: ఏడి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఈనెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు యలమర్రు పశు వైద్యశాలలో వేయబోతున్నట్లు పశుసంవర్ధక శాఖ యలమర్రు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీవీ నరసింహారావు శనివారం అన్నారు. టిడిపి సీనియర్ నేత, యలమర్రు గ్రామ ఉపసర్పంచ్ సూరపనేని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగాపాల్గొని పశువులకు టీకాలు కార్యక్రమం ప్రారంభిస్తారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-కంచికచర్ల : ప్రభుత్వం రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంచిందని కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి అన్నారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా 333 బస్తాలు వచ్చాయని గ్రామంలోని యూరియా రైతులకు అందుబాటులో ఉన్నాయని శనివారం యూరియా నిల్వలు, రైతులకు అందజేస్తున్న యూరియా సరఫరా తీరును, శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గుదే వెంకటేశ్వరరావు డైరెక్టర్లు గోగినేని శ్రీనివాసరావు, యరమరెడ్డి శ్రీనివాసరావు, సొసైటీ స్టాఫ్ భాష , పంచాయతీ సర్పంచ్ తుల్లి మల్లీ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, గుదేరంగారావు, చాగంటి రామారావు, షేక్ సలీమ్, రైతులు పాల్గొన్నారు.

డయేరియాపై అప్రమత్తం

విశాలాంధ్ర-తిరువూరు: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తాగునీరు కలుషితమై డయేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం సూచించారు. శనివారం స్థానిక అర్బన్ పీహెచ్సీలో డయేరియా వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి వివరించారు.

అయ్యప్ప దేవాలయానికి విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కోసూరులో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి విరాళంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులైన లింగమనేనిరామలింగేశ్వర రావు పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. దేవస్థాన నిర్మాణ నిర్వాహకులకు మొవ్వ మండలంలోని పెదముత్తేవిలో శనివారం అందజేశారు.

అంబేద్కర్ ఆలయ నిర్మాణానికి మద్దతు పలకాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌లో 2వ డివిజన్ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలకుమారి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలయం నిర్మించాలనే ప్రతిపాదనపై అంబేద్కర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబలపూడి రవిప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారని తెలిపారు. ఈ నెల 16వ తేదీన జరగబోయే కౌన్సిల్ సమావేశంలో ఆలయ నిర్మాణ ప్రతిపాదనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో సుమామల సేవా సంస్థ అధ్యక్షుడు జాన్ రత్నం, వైసిపి సీనియర్ నాయకుడు గెండె సుందర్ పాల్, రాష్ట్ర యాదవ మహాసభ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ అంబటి వెంకటేశ్వరరావు, కొనసం కోటేశ్వరావు మస్తాన్ అలంకార్ బాబు, పాల్గొన్నారు.

16 నుంచి నగరానికి స్వచ్ఛ భారత్ అధ్యయన బృందాలు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర పాలక సంస్థ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీ స్ లో ఉత్తమ స్థానం సాధించడంతో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ అధ్యయన బృందాలు ఈ నెల 16 నుండి గుంటూరు నగరానికి రానున్నాయని, జాతీయ స్థాయిలో అందిన స్ఫూర్తితో గుంటూరు నగరాన్ని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుకోవడంలో నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో విభాగాధిపతులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నోడల్ అధికారులతో నగరంలో పారిశుధ్యం మెరుగుదల పై ప్రత్యేక సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణమ, హెూం, క్లస్టర్, వర్మి కంపోస్టుల తయారీ, కొబ్బరిబొండాల ప్రోసెసింగ్ యూనిట్, వ్యర్ధాల విభజన, తరలింపు వంటి అంశాలను అధ్యయనం చేయడానికి స్వచ్ఛ భారత్ మిషన్ నుండి అధికారుల బృందాలు గుంటూరు నగరానికి రానున్నాయన్నారు. కనుక పారిశుధ్యత విభాగంలో మరింత నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ, స్థానిక కార్పోరేటర్ల మార్గదర్శకత్వంలో కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు సి.హెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జ్ ఎస్ఈ సుందరరామిరెడ్డి, అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ గుంటూరు జిల్లా కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక అంకమ్మ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా నూతన కార్యాలయాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్య నారాయణ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ మాట్లాడుతూ క్రింది స్థాయి ఉద్యోగుల నుంచి రాష్ట్ర స్థాయి ఉద్యోగులు ఉండే ఏకైక గుర్తింపు పొందిన సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని అన్నారు. ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరలో చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు సంఘం కార్యాలయం లేనందున రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ద్వారా సంఘ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నట్లు పేర్కొన్నారు. అంగం నూతన భవనం ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి కి, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి కి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కెవియస్ శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ , మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, కార్యదర్శి సుమిత్రా దేవి, తాలూకా యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కేరళ అర్బన్ కాన్క్లేవ్‌కు హాజరైన మేయర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేరళ రాష్ట్రంలోని కోచిలో ఈ నెల 12-13 తేదీలలో జరుగుతున్న అర్బన్ కాన్క్లేవ్ లో దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ రాష్ట్రాల కార్పోరేషన్ల మేయర్లు, కమిషనర్లు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొని, నగర పాలక సంస్థలలో, పట్టణాలలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన పై చర్చించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కేవలం ఇద్దరు మేయర్లకు మాత్రమే ఆహ్వానం అందింది. వారిలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రతో పాటు విశాఖపట్నం మేయర్ కు ఆహ్వానం అందింది. మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొని గుంటూరు నగరంలో అమలు చేస్తున్న వినూత్న ప్రాజెక్టులు, పౌరసేవల డిజిటలైజేషన్, మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ అర్బన్ కాన్క్లేవ్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల మున్సిపల్ మేయర్లు, కమిషనర్లు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొని, నగర పాలక సంస్థలు, పట్టణాల అభివృద్ధి, స్మార్ట్ సిటీ మోడల్స్, పచ్చదనం, పారదర్శక పరిపాలన, పౌర సేవల డిజిటలైజేషన్, ప్రజలకు మెరుగైన సేవలు అందించుట పై చర్చించారు.

విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - మంగళగిరి: గుంటూరు జిల్లా రాజధాని అమరావతి ఉద్దండరాయు నిపాలెంలో ప్రధాని నరేంద్ర మోదీ భూమిపూజ చేసిన ప్రదేశంలో, ఈనెల 17వ తేదీ బుధవారం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "సృష్టి" పేరుతో విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవం జయప్రదం చేయాలని గుంటూరు జిల్లాలోని విశ్వబ్రాహ్మణ కులాలు, చేతివృత్తుల వర్గాలు, అమరావతి ప్రజలు, రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ముందుకు రావాలని ఓబీసీ జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విశ్వకర్మ సృష్టికర్త, ప్రతి సాధనాన్ని రూపుదిద్దిన మహర్షి, అలాంటి విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. విశేషంగా అదే రోజున ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం కావటం ఆనందకరమైన సంగతే" అని రామకృష్ణ యాదవ్ అన్నారు..బీజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ యజ్ఞోత్సవం జరుగుతుందని, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్టీ పెద్దలు హాజరుకానున్నారని రామకృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ సెల్ కో కన్వీనర్ కే.హేమ సుందర్, బిజెపి మండడం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మనబోయిన రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని అన్నపర్రు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు దేవరపల్లి సామ్రాజ్యం (60), తన్నీరు నాగమ్మ (50) పొలం పనులకు వెళ్లివస్తూ గ్రామ సమీపంలోని చెరువువద్ద పిడుగుపాటుకు గురై శనివారం మృతి చెందారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా, స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి మృదేహాలను శవ పరీక్ష నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్పందించిన సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఒక్కొక్కరికి ఐదులక్షల పరిహారంతో పాటు, అన్నివిధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మండలంలో ఉరుములతో భారీ వర్షం

విశాలాంధ్ర-మేడికొండూరు : మండలంలో శనివారం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. గ్రామంలోని ఎడ్లపాటి వెంకట్రావు కాలనీ వెళ్లే లో లెవెల్ బ్రిడ్జి పై భారీ స్థాయిలో వరద ప్రవహిస్తోంది. కాలనీలో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు పైగా నివాసముంటున్నారు. వర్షాల వల్ల ఈ వాగు ప్రవహిస్తున్నప్పుడు కాలనీ విద్యార్థులు స్కూళ్లకు వెళ్లడానికి వీలు కాని పరిస్థితి నెలకొంది. కాలనీలో అనేకమంది రెక్కాడితే గాని డొక్కాడని వ్యవసాయ కూలీలు. మీరు వ్యవసాయ పనులకు వెళ్లలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అనేక సందర్భాల్లో సైతం ఈ కాలనీవాసులు హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు అనేకసార్లు మొరపెట్టుకున్నారు. ఇకనైనా అధికారుల స్పందించి మేడికొండూరు లోని ఎడ్లపాటి వెంకట్రావు కాలనీ వెళ్లే దారిలో హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిందిగా కాలనీవాసులు కోరుచున్నారు.

పిడుగు పడి ఇద్దరు మృతి.. ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-పెదకాకాని: మండల పరిధిలోని నంబూరు గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన చెందిన దాసరి రాణి (41), దాసరి శారమ్మ (39), పొలములో కూలీ పనిచేస్తుండగా అకస్మాత్తుగా పిడుగు పడి ఇద్దరూ మరణించినారు. దాసరి రాణి కుఒక కుమారుడు, దాసరి శారమ్మ కు ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. ఈ ప్రమాదంలో మరియమ్మ, మణికుమారి ప్రభావతి లకు గాయాలైనాయి. స్పందించిన స్థానిక తహసీల్దార్ కృష్ణ కాంత్ నంబూరులోని సంఘటన స్థలనికి చేరుకొని అక్కడ పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి, వారికి తన ప్రగాఢ సంతాపం తెలియజేసినారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండదండగా ఉంటుందని ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలకు చేయవలసిన ఆర్థిక సహాయం త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు సురవరం సంస్మరణ సభ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, నల్గొండ లోక్ సభ సభ్యునిగా కృషి చేసిన మహనీయులు సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ లోని వేములపల్లి శ్రీకృష్ణ హాలు నందు ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి లోక్ సభాపక్ష నేత, నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, అవనిగడ్డ ఎమ్మెల్యే, జనసేన పార్టీ సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్, మాజీ మంత్రులు డొక్కా మాణిక్య వరప్రసాద్, అంబటి రాంబాబు, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారన్నారు. ఈ నేపథ్యంలో వామపక్షవాదులు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

తురకపాలెం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

బీసీవై అధినేత రామచంద్రయాదవ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు రూరల్ తురకపాలెంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన తురకపాలెంలో పర్యటించి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రెండు మూడు నెలలుగా తురకపాలెంలో అసహజ మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరణించిన వారిలో ఎక్కువ మంది పురుషులే ఉన్నారని, మధ్య వయ స్కులే ఎక్కువగా ఉండటం బాధ కలిగిస్తోందన్నారు. గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు అభినందనీయమన్నారు. గ్రామంలో వందలో 70 మందికి ఈ ఆరోగ్య సమస్యలు రావడానికి కారణం ఏంటో యుద్ధ ప్రాతిపదికన తెలుసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తురకపాలెంలో చనిపోయిన వారు సహజ మరణాలుగా కాకుండా వారి కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. తురకపాలెంలో సంభవించిన అసహజ మరణాల దృష్ట్యా రాష్ట్రంలో కూడా ఒకింత ఆందోళన నెలకొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రభుత్వం ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించాలన్నారు. తురకపాలెంలో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో బయటపడిన అనారోగ్య సమస్యలను చూస్తుంటే వైసిపి హయాంలో అమ్మిన కల్తీ మద్యం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తి ఉండవచ్చనే అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారని, దీనిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

వైద్యులు రమేష్, చైతన్య సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి కరోనా విపత్తులో త్యాగపూరితమైన సేవలు అందించిన వైద్యులు కేతావత్ రమేష్ నాయక్, జొన్నలగడ్డ చైతన్య సేవలు ఆదర్శనీయమని విశ్రాంత సివిల్ సర్జన్, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం మాజీ వైద్యాధికారి రవి వర్మ అన్నారు. డిప్యూటీ సివిల్ సర్జన్ లుగా పదోన్నతి పై బదిలీ అయిన వైద్యులు రమేష్, చైతన్యలకు శనివారం పెద్దకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సహచర వైద్య సిబ్బంది అభినందన సభ నిర్వహించారు. విశిష్ట సేవలు అందించిన వైద్యుల రమేష్, చైతన్యలకు అధికారులు రవి వర్మ, విద్య, సహచర వైద్యులు ఆశీర్వాదం, సుజాత, జాన్ కోషే, విశ్రాంత హెడ్ నర్స్ లక్ష్మీరాజ్యం సహచర వైద్య సిబ్బంది జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

జైల్లో కార్యకర్తలతో బొల్లా ములాఖాత్

విశాలాంధ్ర - వినుకొండ : నరసరావుపేట సబ్ జైల్లో వైసీపీకి చెందిన కార్యకర్తలను శనివారం ఆ పార్టీ పిఏసి మెంబర్, మాజీ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ములాఖాత్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలపై అన్యాయంగా 307 కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా రిమాండ్ విధించటం దారుణమన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. శావల్యాపురం మండలం కారుమంచి పార్టీ కార్యకర్తలకు ధైర్యం చెప్పిన ఆయన పార్టీ శ్రేణులు ఏకతాటిపై నిలిచి తప్పుడు కేసులకు ప్రతిఘటనగా నిలవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతిచోట టిడిపి అరాచక పాలన కొనసాగిస్తుందని త్వరలోనే ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, పార్టీ తరపున ఆయన భరోసా కల్పించారు.

దళిత రణభేరి కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దళిత రణభేరిని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి నాగ వంశీ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడలో జరిగే దళిత రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గతంలో వైసీపీ ప్రభుత్వం, ఇప్పు డు కూటమి ప్రభుత్వం దళితులపై దాడులకు నిరసనగా చేస్తున్న ఈ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం నుండి వందలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ పత్రా వెంకటయ్య, పట్టణ నాయకులు పూనూరి జాన్సన్, నూనె అఖిల్, ప్రేమ్ కుమార్, పాలేటి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షానికి పాత మాచర్ల, రైల్వే రోడ్డు, నెహ్రూ నగర్, 13వ వార్డు ప్రాంతాలలో వర్షపు నీరు భారీగా రోడ్లపై పారింది. రైల్వే రోడ్డులో వర్షపు నీరు అధికంగా నిలబడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇదే వర్షం మండల పరిధిలోని పలు గ్రామాలలో కురవటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల సకాలంలో వర్షం కురవడం లేదని ఎదురు చేసిన రైతులకు శనివారం కురిసిన వర్షం వరి, మిర్చి పంట పొలాలకు ఉపయోగకరంగా మారింది.

నేడు సురవరం సంస్మరణ సభ

విశాలాంధ్ర - దాచేపల్లి : అస్తమించిన ఎర్ర సూర్యుడు, సీపీఐ జాతీయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి,, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ ఆదివారం నరసరావుపేటలో జరుగుతుందని దాచేపల్లి శాఖ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సుబ్బరాయ గుప్తా వారి శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరుగునుంది. కావున పార్టీ శ్రేణులు, కార్మికులు, మహిళలు, వ్యవసాయ కూలీలు ఇలా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని స్థానిక నేతలు షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, కొమెర వెంకట్రావు, బుర్రి కృష్ణారెడ్డి, తెలకనుల సత్యనారాయణ, పత్తిపాటి నాగరాజు, ఎడ్ల భాస్కర్, కోళ్ళూరి నరసింహారావు, రేవూరి రామయ్య తదితరులు కోరారు.

లారీ ఢీకొని హోటల్ కార్మికుడి మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : లారీ ఢీ కొని హోటల్లో పని చేసే ఓ కార్మికుడు మృతి చెందిన దుర్ఘటన శనివారం నడికూడి మూలమలుపు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగర పంచాయతీ పరిధిలోని మన్సూర్షాపేటకు చెందిన వంగరి సుకుమార్ (22) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ అతి వేగంగా వచ్చి ఢీకొంది. దాంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విధులకు డుమ్మా కొట్టిన వైద్యులపై చర్యలకు జీవీ సిఫార్సు

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వాస్పత్రిలో విధులకు డుమ్మా కొట్టిన ఇద్దరు వైద్యులపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తక్షణ చర్యలకు సిఫార్సు చేశారు. కేవలం ఉదయం 10:30 గంటలకు హాజరుపట్టీలో సంతకాలు పెట్టిన తర్వాత గైర్హాజరు అవుతున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఏడాదిగా ప్రభుత్వాస్పత్రుల్లో సౌకర్యాలు, వైద్య సేవల మెరుగుదలకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని, ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్న వారెవర్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే చీఫ్విప్ జీవీ శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఓపీ నమోదు విభాగం వద్ద దస్త్రాలు పరిశీలించి సేవలపై అడిగి తెలుసుకు న్నారు. జనరల్ వార్డు రూమ్, ఎక్స్రే, ల్యాబ్, ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలిస్తున్న సమయంలో సంతకం చేసి అందుబాటులో లేకుండా పోయిన ఇద్దరు వైద్యు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచీ అనేకమంది మంచి వైద్య సేవలు, అవసరమైన అన్ని ఔషధాలు అందుతున్నాయని తెలిపారన్నారు. గతంలో రోజుకు 20-30 మంది మాత్రమే ఓపీకి వస్తుండగా, ప్రస్తుతం రోజుకు 300-350 మంది రోగులు వస్తున్నారని, ఇది వైద్యసేవలు గణనీయంగా మెరుగు పడినదానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో చిన్న చిన్న అవసరాలకు కూడా మందులు లభించక ఎప్పుడూ కొరత పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని. చిన్నచిన్న వ్యాధుల నుంచి పెద్ద ఆపరేషన్ల వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేయగల సామర్థ్యం పెరిగిందన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రధానలక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కొత్తగా వైద్యుల నియామకాలు కూడా చేపట్టామన్నారు. నిజాయితీగా పనిచేసే వైద్యులను ప్రభుత్వం ప్రశంసిస్తుందని, నిర్లక్ష్యం చూపే వారిపై మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన వెల్లడించారు.

కలెక్టర్ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర - వినుకొండ : పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎంసుభాష్ చంద్రబోస్ కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

మానవసేవే మాధవసేవ : తుళ్లూరి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మానవసేవే మాధవసేవ అని, ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతోనే మిగిలిన ఆహారాన్ని సేకరిస్తున్నామని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని పట్టాభి రామచంద్రస్వామి (బొమ్మల గుడి రామాలయం) దేవాలయం నిర్మాణం జరిగి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో 300 మందికి పైగా భోజనాలు మిగిలిపోయాయని ఆలయ కమిటీ ప్రతినిధి కొర్లకుంట శ్రీనివాసరావు జన చైతన్య సమితి ప్రతినిధులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జన చైతన్య సమితి ప్రతినిధులు దాసరి విజయ్ బెన్నిబాబు,తుళ్లూరి సాంబశివరావు,బెజ్జం నాగేశ్వరరావు,కమ్మంపాటి కోటేశ్వరరావులు టాటా ఏసీ వాహనాన్ని తీసుకువెళ్లి మిగిలిన ఆహారాన్ని సేకరించి గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాల వద్ద,మార్కెట్ సెంటర్లతో పాటు పెదకాకాని సమీపంలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో శనివారం మిగిలిన భోజన పదార్థాలను పంపిణీ చేశారు.

జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ ఏఫంక్షన్లో నైనా ఆహారం మిగిలి ఉంటే సమాచారం ఇస్తే ఆ ఆహారాన్ని సేకరించి వృధా కాకుండా పేదలకు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొర్లకుంట బ్రహ్మం (సింహం), బెజ్జం నాగేశ్వరరావు ,కమ్మంపాటి కోటేశ్వరరావు,కాకర్ల పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఫంక్షన్ ఏదైనా భోజనాలు మిగిలి ఉంటే ఫోన్ నంబర్లు 8886777767, 9885557987, 9848977677 లలో సంప్రదించాలని జనచైతన్య సమితి ప్రతినిధులు కోరారు.

రేపు సురవరం సంస్మరణ సభ

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 15న నరసరావుపేటలోని శివుడు బొమ్మ సెంటర్ వెంకటేశ్వర కళ్యాణ మండ పంలో జరుగనున్న సీపీఐ అగ్ర నేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు కార్మికులు, విద్యావంతులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, అభిమానులు తరలిరావాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకులు కే రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, జిల్లా సెక్రెటరీ మారుతి వరప్రసాదరావు, పార్ల మెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సంస్మరణ సభ ప్రారంభమవుతుందని, మహనీయుడి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించేందుకు అందరూ తరలిరావాలని ఆయన కోరారు.

శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఎన్నో సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా, వ్యాస కర్తగా,కవిగా విశేష కృషి చేస్తున్న వ్యక్తి శ్రీనివాస రెడ్డిని అని శాస్త్రవేత్త మురళి అన్నారు. శనివారం కిరణ్ జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్కు ప్రత్యేక ఆహ్వానితుడిగా విచ్చేసిన ఆయన మండలం పరిధిలోని 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో శ్రీనివాసరెడ్డి మంచి పేరు ప్రఖ్యాతులు రావాలని రాబోయే యువతరానికి మంచి చదువులు అందించాలని కోరారు కార్యక్రమంలో ఎన్నారై,ప్రముఖ పారిశ్రామిక వేత్త,తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, కిరణ్ జ్యోతి ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ ప్రొఫెసర్ కె.రాజశేఖర్, డివైఈవో గంగాధర్ రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాధిక్, ప్రకాశం జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు పీవీ. శ్రీనివాసులు,స్థానిక హెచ్ఎం ఏడుకొండలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చాటిన ప్రవక్త

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక లాయర్ స్ట్రీట్ నందు శనివారం నూర భాష ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిరతున్ నబి జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ గౌరవ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది ఎస్.కె. సిద్దయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మానవాళికి రాజమార్గం చూపి శాంతి ప్రేమను బోధించిన దయామయుడు, దైవ ప్రవక్త మహమ్మద్ (స) అని చెప్పారు. అన్యాయంగా ఏ వ్యక్తిని హత్య చేసిన అతను సమస్త మానవ జాతిని హత్య చేసినట్లేనని ప్రవక్త చెప్పారని అన్నారు. ఇస్లాం చిట్టచివరి దైవ ప్రవక్త మహమ్మద్ మానవాళికి సన్మార్గం చూపి దైవం ఒక్కడేనని మానవులంతా పరస్పరం సోదరులేనని ప్రకటించి విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పారన్నారు. ఇతరుల ధన ప్రాణాలకు నష్టాన్ని కలిగించే వాడు నిజమైన దైవ విశ్వాసి కాజాలడని ప్రకటించి ప్రవక్త విశ్వ మానవ ప్రేమను ఎలుగెత్తి చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూర భాషా సంఘం ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్, షేక్ సాయి బాబా, సిద్దారప. ఫరీద్, సిద్దు, కొత్తపల్లి. ఈశ్వరయ్య, షేక్. బనగానపల్లి. నాగూర్, షేక్. మీరా, పాతకోట. వీరయ్య, కావులూరి. కేశవులు, కాసిం పాల్గొన్నారు.

ఆచార్య ఆత్రేయ వర్ధంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : మాటల్లో అనంత వైవిధ్యాన్ని 'ఆ మనసు' అంతరాంతరాల్లో స్పృశిస్తూ ప్రదర్శించిన కవి ఆచార్య ఆత్రేయ తెలుగునాటక రంగాన్ని గురజాడ అడుగుజాడల్లోంచి మలుపు తిప్పి ఒక కొత్త టానిక్ ఇచ్చిన ప్రతిభాశాలి ఆత్రేయ అని సాహితీవేత్త సీనియర్ జర్నలిస్ట్ యఱ్ఱంశెట్టి హనుమంతరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి తెనాలి ఆధ్వర్యంలో తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న అమర కళాకారుల సంస్మరణ సందర్భంగా ఆచార్య ఆత్రేయ వర్ధంతి సభలో ఆయాన మాట్లాడారు. సభకు ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. హనుమంతరావు తన ప్రసంగంలో మధ్య తరగతి జీవనాడిని గ్రహించి రోగస్త సమాజానికి చికిత్సా మార్గం ఆలోచించిన ప్రజ్ఞాశాలి అన్నారు. చిన్నతనం నుండి నాటకాలు ప్రదర్శిస్తూ రచనలకు పూనుకున్నారని చెప్పారు. ఎన్.జి.ఓ. కప్పలు, విశ్వ శాంతి, వాస్తవం, ఈనాడు తిరుపతి, పరివర్తనలు రచించి ఆనాడు నాటకరంగంలో పెను సంచలనాలను సృష్టించారన్నారు. నాటికి నేటికి శాశ్వతంగా మిగిలిపోయే నాటకం భయం అన్నారు. స్వాతంత్రెచ్చతో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన గర్వించ దగ్గ భారతీయుడన్నారు. అధ్యక్షత వహించిన బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ 1950లో దీక్ష తెలుగు చిత్రంతో తొలిసారి కలం పట్టారన్నారు. రెండు వందల చిత్రాలకు మాటలు, రెండు వేల చిత్రాలకు పాటలు రాశారన్నారు. వాగ్ధానం చిత్రానికి దర్శక నిర్మాతగా కీర్తి పొందారన్నారు. మూగమనసులు, వెలుగునీడలు, ఋణానుబంధం తదితర చిత్రాలను వివరించారు. ఆదర్శం, కోడెనాగు చిత్రాల్లో నటించారన్నారు. ఆత్రేయ ఏ సినిమాలో మాటలు రాసిన ఎక్కడో ఒక చోట పేదప్రజలగోడు, చైతన్యం సంభాషణల్లో వుంటాయన్నారు. ఆయన బాటలో నేటి రచయితలు సాగాలన్నారు. సిపిఐ తెనాలి నియోజక వర్గ సహాయ కార్యదర్శి తుంగా బాలస్వామి మాట్లాడుతూ 1955వ సంవత్సరం ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో అంత్యార్పణ నాటిక రాసి తాను జగన్నాధం పాత్ర, జి.వరలక్ష్మి భారతమ్మగా, డైరెక్టర్ వి.మధుసూధనరావులు నటించారని చెప్పారు. జీవితాంతం కమ్యూనిస్టుగానే జీవించారని చెప్పారు. ఆత్రేయ నటనా శక్తి, దర్శకత్వంల ప్రతిభ ఆనాడే వేనోళ్ళ కీర్తించబడ్డాయ అని తెలిపారు. గాయని వీణ మాట్లాడుతూ ఆత్రేయ పాటలు నేటికి సామాన్య ప్రజలు పాడుకుంటారన్నారు. గుండె మంటలార్పే చన్నీళ్ళు - కన్నీళ్ళు కురిసే పాటలు, విరహం, విషాదంగా జాలువారే పాటలు మరువలేని మరపురాని తీపి బాధల జ్ఞాపకాలు గూడుకట్టిన పాటలు, భగ్నహృదయం తపిస్తూ కన్నీటి సెగల మీద తడి ఆరబెట్టుకునే పాటలు ఎన్నెన్నో రాశారన్నారు. సభలో నటులు, సాహితీపరులు, సినీ అభిమానులు పాల్గొన్నారు.

థాయ్‌లాండ్‌లో 'గ్లోబల్ ఎక్సలెన్స్' అవార్డు అందుకున్న మేరిగ విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బ్యాంకాగ్ రాజధాని థాయిలాండ్ శిలంలోని 'హాలిడే ఇన్ హెూటల్' లో అంతర్జాతీయ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకురాలు, కీర్తన ట్రస్ట్ అధ్యక్షురాలు మేరిగ విజయలక్ష్మి 'గ్లోబల్ ఎక్స్ లెన్స్'అవార్డును ఆదేశ ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. దీంతో గుంటూరు పట్టణానికి చెందిన పలువురు శ్రేయోభిలాషులు..స్నేహితులు మేరిగ విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి అందిస్తున్న పలు సేవలకు గుర్తింపుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే వాటి గురించి..మనిషి జీవితాన్ని అతలాకుతలం చేసే క్యాన్సర్ కు కారణమైన ప్లాస్టిక్ సంచులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నందుకు.. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు వేలాది మొక్కలను నాటినందుకు థాయిలాండ్ ప్రభుత్వం మేరిగ విజయలక్ష్మికి గ్లోబల్ ఎక్స్ లెన్స్ అవార్డు ఇచ్చి గౌరవించింది.

గుంతల రోడ్డు సమస్యకు ముగింపు

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజవర్గ పరిధిలోనే బెల్లంకొండ మండలం రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న రామాంజనేయ పురం, వెంకటాయపాలెం గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయడంతో అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మరోసారి నిరూపితమైందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని రామాంజనేయపురం, వెంకటాయపాలెం గ్రామాలకు రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడడం ప్రత్యక్షంగా చూశామన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి గుంటల రోడ్డు కారణంగా ప్రజలు పడిన కష్టాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం మోక్షం కలిగించిందని తెలిపారు. బెల్లంకొండ నుండి రామాంజనేయ పురం మీదుగా వెంకటాయపాలెం వరకు 9 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్ల 50 లక్షలు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు కేటాయించబడినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

అమరావతిపై వైసీపీ వ్యాఖలను ఖండించిన జనసేన

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని అమరావతి అంశంపై వైసీపీ నాయకులు మళ్లీ డ్రామా మొదలుపెట్టారని జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. తుళ్లూరు మండల జనసేన అధ్యక్షులు, సీఆర్‌డీఏ అడ్వైసరీ, సిటిజెన్ కమిటీ సభ్యులు యర్రగోపు నాగరాజు మాట్లాడుతూ వైసీపీ పార్టీ నాయకులు "మాట తిప్పం, మడిమ తిప్పం" అని చెప్పి పెద్ద పెద్ద డైలాగులు కొట్టినా, ఇప్పుడు మూడు రాజధానుల విషయంలో వెనక్కి తగ్గుతున్న తీరు ప్రజలతో మోసం చేయడమేనని మండిపడ్డారు."జగన్ మోహన్ రెడ్డి సజ్జల రామకృష్ణరెడ్డితో మాట్లాడించి అమరావతి రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ రైతులు ఇకమీదట మీ కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో లేరు" అని ఆయన హితవు పలికారు. అలాగే, "ఇప్పటికైనా కుటిల బుద్ధి ప్రదర్శించడం మానుకుని ప్రజా అభీష్టం మేరకు నడుచుకోవాలి. కనీసం 2029 ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా కోసమైనా పని చేయాలి" అని వైసీపీకి డిమాండ్ చేశారు.

284 రోజులకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి: చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 284 రోజుకు చేరుకున్నాయి.దీక్షలను సీఐటీయూ నాయకులు వి.దుర్గారావు, కార్మికులు సిహెచ్ పిచ్చయ్య, షైకసుభాని, వై.సాంబశివరావు, సూర్యప్రకాష్, బి.అంకయ్య ప్రారంభించారు.దీక్షలలో మహిళలు షైక్ ఇమాంభి, వై రమాదేవి, ఈదులమూడి శారమ్మా, దర్శి బేబీమ్మ, వేము రిబ్కా కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కార్మికులకు రావలసిన నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో యహెూషువ, సందం దేవరాజు, తుపాకుల నాగేశ్వరావు, ఎం శివకుమారి, కొండా, రావూరి ఇశ్రాయిల్ పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘ నూతన కమిటీ

విశాలాంధ్ర-మంగళగిరి: పట్టణంలోని షరాబజార్‌లో స్వర్ణకారుల సమావేశం శనివారం ఉత్సాహంగా జరిగింది. స్వర్ణకార పెద్దలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సమావేశంలో సంఘానికి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గొట్టుముక్కల నాగరాజును, కార్యదర్శిగా బట్టు నారాయణను, ట్రెజరర్ గా జొన్నాదుల బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరించడంతో స్వర్ణకార వర్గంలో ఆనందం నెలకొంది.సమావేశంలో మాట్లాడిన పెద్దలు, సంఘ ప్రతినిధులు స్వర్ణకారుల ఏకత, అభివృద్ధి కోసం కృషి చేయాలని కొత్త కమిటీకి సూచించారు. మంగళగిరి శాసనసభ్యులు, మంత్రి నారా లోకేష్ సహకారంతో స్వర్ణకారులకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా, మంగళగిరిలో స్వర్ణకారుల కోసం ప్రత్యేకంగా "గోల్డ్ హబ్" నిర్మాణం చేపడుతున్నట్లు తెలియజేయడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కనికళ్ల చిరంజీవి నియామకం

విశాలాంధ్ర - మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కనికళ్ళ చిరంజీవి ని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శనివారం నియమించడం జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధి, పెట్టుబడుల ఆహ్వానం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి, ఉపాధి అవకాశాల పెంపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సమాజ, విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి: సుధీర్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ఉపాధ్యాయులుగా సమాజ అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, మానవీయ విలువల పెంపుదలకు చేసిన కృషి ప్రశంసనీయమని ఇదే విధానాన్ని కొనసాగించి ఉత్తమ సమాజ స్థాపనలో కీలక భూమిక పోషించాలని ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు అన్నారు గుంటూరు జిల్లా తరుపున రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి రాష్ట్రోపా ధ్యాయ సంఘం గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం వి.ఎస్.కె.హాల్, మల్లయ్య లింగం భవన్లో జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన ఆత్మీయ సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. 40 మంది ఉత్తమ ఉపాధ్యాయులను దుశ్శా లువ, పూలమాలలతో సత్కరించి మెమెంటోలు బహుకరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్టిఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డులు మరింతా బాధ్యతను పెంచాయని, పాఠశాలలలో విద్యార్థుల నమోదుకు వివిధ కార్యక్రమాల ద్వారా పెంపునకు కృషిచేసి విద్యావ్యవస్థను పటిష్టపరచి పరిరక్షించుకోవలసిన బాధ్యతను స్వీకరించాలని సూచించారు. ముఖ్య అతిథులుగా హాజరైన గుంటూరు డివైఇఓ జి. ఏసురత్నం మాట్లాడుతూ అన్ని వృత్తులలోకెల్లా పవిత్రమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతో ధన్యులని, వెలుగుతున్న దీపం మరొక దీపాన్ని వెలిగిస్తుంది అన్న సూక్తిని నిజం చేస్తూ ఉపాధ్యాయులందరూ ఎల్లప్పుడు నూతన జ్ఞానంతో విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు పెదబాబు మాట్లాడుతూ రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించటం అభినందనీయమని , అదేవిధంగా రాష్ట్ర విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 12వ పి. ఆర్.సి కమిషనర్ ను నియమించి 30 శాతం మధ్య భృతిని ప్రకటించి వివిధ ఆర్థిక బకాయిల చెల్లింపునకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి కె సుబ్బారెడ్డి , రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే. కోటేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్. రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .జోజప్ప, ఆర్థిక కార్యదర్శి ఎల్. వీరాంజనేయులు, మాజీ ఉపాధ్యక్షులు ఇ.అంబరీషుడు, మేడికొండూరు ఎంఈఓ-2 అబ్దుల్ అలీం, సీనియర్ నాయకులు కె. శ్రీనివాసరావు ,పి.శ్రీ నివాసరావు,యం.డి.నజీర్, కె.విజయబాబు, వై శ్యాం బాబు,జి.జోజప్ప, డి.వి సుబ్బారావు, ఎం. శ్రీధర్, ఏ. గోపాలరావు, వై.మస్తాన్ రావు, , బి.సురేష్, పి.ఖాన్, కె.నరసింహారావు, బి.సురేష్, బి.కృష్ణ కిషోర్, ఎం.పి.సుబ్బారావు, పి.దిబ్బయ్య, బి. హనుమంత ప్రసాద్,షేక్.నయీమ్,పి. ప్రసాద్, కె.వెంకయ్య, వై.అంకమరావు, తదితరులు మరియు సన్మాన గ్రహీతలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

CHANGE OF NAME & DATE OF BIRTH

I, 7431451W **Havildar Venu Gopal Reddy Bonthu** S/o. Mohan Reddy, R/o. D.No:4-24-61, Amaravathi Road, Muthyala Reddy Nagar 5th Line, Guntur-522007, A.P., in my sheet roll my mother name was erroneously mentioned as Siva Parvathi & D.O.B is 01/07/1960 while on enrolment. Hence request to concerned to change same as **Bonthu Sivaparvathi & D.O.B is 10/10/1962** in my sheet role vide affidavit dated 12/09/2025 before notary, Guntur.

దస్తావేజులు పోయినవి

మద్ది జానకిదేవి, భర్త మద్ది సుబ్బారావు (లేటు) గర్నేపూడి గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా నా భర్తగారికి చెందిన, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన **దస్తావేజులు నెంబర్ 3930/1982** గర్నేపూడి నుండి పర్చూరు వెళ్లే మార్గంలో పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు.

సెల్ నంబర్ **9866535061**

డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌కు ఏపీయూడబ్ల్యూజే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూ టీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లోచర్ల రమేష్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ యూనియన్ గుంటూరు జిల్లా, నగర కమిటీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జిల్లా సమాచార శాఖలో పారదర్శకత, ప్రజా సమాచారాన్ని సమయానుకూలంగా అందించడంలో రమేష్ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టుల సహకారం ఎల్లప్పుడూ ఆయనకు ఉంటుందన్నారు. డీడీ రమేష్ జర్నలిస్టుల ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సంబంధాల విభాగం ద్వారా ప్రజలకు చేరువైన సమాచారాన్ని మరింత సమర్ధవంతంగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎన్ మీరా, కె.రాంబాబు, గుంటూరు నగర అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకయ్య, కార్తీక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యుడు పరశ్యామ్ నామక్, నగర ఉపాధ్యక్షులు ఏ. వీరభద్ర రావు బి.వెంకటేశ్వరరావు, నగర కోశాధికారి షేక్ సుభాని, సహాయ కార్యదర్శులు కె.సుజి బాబు, జి.అప్పారావు, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, కోటి, పవన్ నాయుడు, మణి, నాగ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ మేనేజర్‌గా శరత్ బాబు బాధ్యతలు

విశాలాంధ్ర-గంటూరు కలెక్టరేట్: స్టేషన్ నిర్వహణలో గుంటూరు రైల్వే స్టేషన్ ను అగ్రస్థానంలో నిలబెడతానని మండే శరత్ బాబు పేర్కొన్నారు. గుంటూరు స్టేషన్ మేనేజర్ గా శరత్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. శరత్ బాబు ఇప్పటివరకు ఇదే స్టేషన్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ పదోన్నతిపై స్టేషన్ మేనేజర్ గా నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల స్టేషన్ సూపరింటెండెంట్ కంతేటి చంద్ర కిరణ్, సిబ్బంది సీరం అనిల్ కుమార్, డి. రాజకుమార్, షేక్ ఖాదర్ బాషా తదితరులు అభినందనలు తెలిపారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-తాడికొండ: మండలంలో శనివారం తీవ్ర వర్షం పడింది .ఏకధాటిగా రెండు గంటలకు పైగా వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. రహదారులు పైకి వర్షపు నీరు చేరింది .వరి ,పత్తి ,జూటు ,మిరప పంటలకు వర్షం ఎంతో మేలు చేసింది .రబీ సీజన్లో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారు.

పీపుల్ సెంట్రిక్‌గా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా యంత్రాంగం ప్రజా కేంద్రీకృతంగా (పీపుల్ సెంట్రిక్) గా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారులతో జరిగిన సమావేశంలో తన మనోగతాన్ని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం చక్కటి టీమ్ వర్క్‌తో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. టీమ్ వర్క్‌తో పనిచేసినపుడు సాధ్యం కానిది లేదని ఆమె అన్నారు. ప్రతి లక్ష్యంను సాధించాలన్నారు. ప్రజల కేంద్రీకృతంగా పాలన సాగుతుందని, అధికారులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక

(పి.జి.ఆర్.ఎస్) కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని ఆమె గుర్తుచేసారు. వినతులలో మన పరిధిలో పరిష్కారం చేయలేనివి వచ్చినపుడు స్పష్టంగా అర్జీదారుకు తెలియజేయాలని ఆదేశించారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువ సార్లు రీ ఓపెన్ జరుగుతున్నాయని, అటువంటి పరిస్థితులు ఉండకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి స్పష్టంగా విచారణ చేసి పరిష్కరించాలని అన్నారు. విజన్ ఆంధ్రా కార్యాచరణ ప్రణాళికను అన్ని రంగాలకు తయారు చేయడం జరిగిందని, వాటిని తప్పకుండా సాధించుటకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పథకాలపై ప్రజల దృక్పథం ఏ విధంగా ఉందో ప్రజల నుంచి స్పందనను వివిధ మాధ్యమాల ద్వారా సేకరిస్తుందని అన్నారు. ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆమె చెప్పారు. జిల్లాను అభివృద్ధి పథంలో ఉన్నతంగా ఉంచుటకు సమష్టి కృషితో సాధ్యమని, అందుకు సానుకూల దృక్పథంతో అధికారులు పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, అధికారులు పాల్గొన్నారు.

'సురవరం' సంస్మరణ సభకు తరలిరావాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటేరియన్ అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో లౌకికవాద వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించ వలసిందిగా సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 15న ఉదయం 10 గంటలకు శివుని బొమ్మ వెనుక రోడ్డులో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం పట్టాభిరామ దేవస్థానం నందు జరుగుతుందని,

ఈ సంస్మరణ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్,

ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్, జనసేన రాష్ట్ర నాయకులు శ్రీ సయ్యద్ జిలాని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. అలెగ్జాండర్, వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రెడ్ బాష, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు, పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, తదితర లౌకికవాద రాజకీయ పార్టీలు వామపక్ష నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కాంగ్రెస్ ఆగ్రహం

విశాలాంధ్ర- పొన్నూరు : మండల కాంగ్రెస్ అధ్యక్షులు అందే దిలీప్ మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్యాయం అవుతుందని విమర్శించారు. పిపిపి అంటే పేద ప్రజల పొట్టగొట్టటమేనని తీవ్రంగా ఎద్దేవా చేశారు.

బిజెపి కార్పొరేట్లకు మెడికల్ కాలేజీలను తాకట్టు పెట్టగా, చంద్రబాబు అంగీకారం తెలపడం దుర్మార్గమని దుయ్యబట్టారు. భవిష్యత్తులో ప్రభుత్వ కోటా తగ్గి, కన్వీనర్ కోటా పెరగడం వల్ల వైద్యవిద్య పేదలకు అందని ద్రాక్ష కాబోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమయానికే స్వర్ణకార సంఘం ఎన్నికలు నిర్వహిస్తాం

విశాలాంధ్ర - మంగళగిరి: మంగళగిరిలో స్వర్ణకార సంఘం ఎన్నికలను ప్రజా స్వామ్య పద్ధతిలో, సమయం ప్రకారమే నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధి, ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ స్పష్టం చేశారు. ఆగస్టు 30న విజయవాడలోని రాష్ట్ర స్వర్ణకార సంఘ కార్యాలయంలో, ఎల్.ఎన్. గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి అధ్యక్షుడు గుంటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్‌ను శనివారం కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంగళగిరి స్వర్ణకారులకు ప్రత్యేకంగా వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి, అనేక సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహకారం అందిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్ మాట్లాడుతూ, స్థానిక స్వర్ణకార పెద్దలతో సమావేశమై త్వరలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తామని, సంఘ బలోపేతం కోసం అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రెంటచింతల: అంకితభావంతో విద్యాభోదన చేసి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అమలబాబు, సౌజన్య, బదిలీపై ఇతర మండలాలకు వెళ్తున్న ఉపాధ్యాయులను శనివారం స్థానిక శివాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం కేంద్ర ఆర్థిక కార్యదర్శి జోసఫ్ సుధీర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఐక్యంగా ఉద్యమించినప్పుడే రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయడానికి సమిష్టిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పుడే పరిష్కారమవుతాయన్నారు. పెరిగిపోతున్న యాప్ల వలన ఉపాధ్యాయులందరూ ఎక్కువ సమయం విద్యా భోదనపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 వై. శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు బేబిరాణి, రామిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజశేఖర్, చంద్రజిత్, వెంకట కోటయ్య, గంగాధర్, సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 226 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ వేదికపై 226 కేసులను పరిష్కరించినట్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికపై క్రిమినల్ 47, భరణం 4, ఎక్సైజ్ 20, ఈ.పి 22, సివిల్ 9, ఎస్.టి.యు 110, ఆర్.ఎల్.సి 2, ఇతర కేసులు 3, ఎం.ఐ యాక్ట్ 9 కేసులు పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు. కక్షిదారులు సులభతరంగా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికలు చక్కటి పరిష్కారం అన్నారు. కార్యక్ర మంలో లీగల్ సర్వీ సెస్ కమిటీ సభ్యులు పి.డి.ఎం న్యాయవాది ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
పెనమలూరు, కంకిపాడు, మచిలీపట్నం టౌన్, పెడన రూరల్, నాగాయలంక, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, ఉయ్యూరు, పామర్రు, మోపిదేవి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

సిలికానాంధ్ర సంజీవిని వైద్య సేవలు అభినందనీయం : భాను ప్రకాష్, బండి పరాత్పరరావు

విశాలాంధ్ర-ఘంటసాల : గ్రామీణ ప్రజలకు సిలికానాంధ్ర సంజీవిని వైద్య సేవలు అభినందనీయమని శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, పిఎసిఎస్ బండి పరాత్పరరావులు అన్నారు. ఘంటసాల గ్రామం లోని పెద్ద కల్యాణ మండపంలో కూచిపూడికి చెందిన రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం ఆధ్వర్యంలో శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, పిఎసిఎస్ బండి పరాత్పరరావుల సహకారంతో కూచిపూడి రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. డాక్టర్ ఏ.ఆర్.కే.శివ ప్రసాద్ (జనరల్ సర్జరీ విభాగం), డాక్టర్ లిల్లీపాల్ (గైనకాలజీ), డాక్టర్ శ్వేత (డెంటల్ వైద్య విభాగం), డ్రాక్టర్ పవన్ (ఆప్తమాలజీ)లు వైద్య సేవలు అందించారు. కూచిపూడి రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ హనుమ కుమార్, హాస్పిటల్ మేనేజర్ నిమ్మగడ్డ సత్య ప్రకాష్, పీఆర్వో తాతా తిరు గణేష్, షామియానా బాషా, వార్డు సభ్యులు సురేష్, కొండపల్లి వెంకట కృష్ణారావు, వేమూరి రమేష్, దోనేపూడి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకటేష్, సోలే శ్రీను, పిఎసిఎస్ కార్యదర్శి కొణతం రామకృష్ణ, శ్రీను, గ్రామ పెద్దలు, రోటరీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

హిందీ నేర్చుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: జాతీయ భాష హిందీ నేర్చుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని మాతృభాషతో పాటు జాతీయ భాష హిందీని కూడా నేర్చుకోవడం వల్ల ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యాశాఖాధికారి ఏ. శ్యాంసుందర్ అన్నారు. శనివారం స్థానిక సర్వోదయ పాఠశాలలో జరుగుతున్న హిందీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు జరిగే విధానాన్ని క్షుణంగా పరిశీలించారు. విద్యార్థులను ఉద్దేశించి సెప్టెంబర్ 14 హిందీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ హిందీని అందరూ తప్పకుండా నేర్చు కుంటే తరగతి గదిలోనే కాకుండా భారతదేశంలో ఆ భాష పట్ల ఉన్న భయం పోతుం దని, తద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. శనివారం ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలకు వివిధ మండలాలకు చెందిన 87 మంది హాజరయ్యారని నిర్వాకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణమూర్తి హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

కెన్‌స్టార్ కొత్త తరం 5-స్టార్ వాటర్ హీటర్లు విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: గృహోపకరణాల ప్రధాన సంస్థ కెన్‌స్టార్ తన కొత్త 5-స్టార్ బిఈఈ రేటింగ్ పొందిన వాటర్ హీటర్ల శ్రేణిని ఆవిష్కరించింది. ఇవి 20శాతం ఎక్కువ వేడి నీరు, 40శాతం ఎక్కువ లైఫ్, అలాగే 10శాతం మెరుగైన హీట్ రిటెన్షన్ను అందిస్తాయి. ఈ వాటర్ హీటర్లు స్విర్ల్ హీట్ టెక్నాలజీ, జర్మన్ బ్లూ సఫైర్ కోటింగ్, మరియు హై-డెన్సిటీ పీయూఎఫ్ ఇన్సులేషన్తో రూపొందించబడ్డాయి. ఇవి ఆధునిక భారతీయ గృహ అవసరాలకు సరిపోయే విధంగా రూపకల్పన చేయబడ్డాయి. 8-బార్ ప్రెజర్ కంపాటిబిలిటీ, 7-లెవెల్ సేఫ్టీ షీల్డ్, అలాగే 7 సంవత్సరాల ట్యాంక్ వారంటీతో అందుబాటులోకి వస్తున్నాయి.

జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ..!

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్‌ప్రైజ్‌తో వచ్చేస్తోంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. నిండు నూరేళ్ల సావాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీ నివాసం, మేఘసందేశం, జయం, చామంతి సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. నిండు నూరేళ్ల సావాసం సాయంత్రం 6 గంటలకు, పడమటి సంధ్యారాగం 6:30 గంటలకు, లక్ష్మీ నివాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, జయం 8 గంటలకు, చామంతి 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది.

కాపులకు ఇచ్చిన హామీలపై శాసనసభ సమావేశాలలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : కాపులకు జనాభా ప్రాతిపదికగా 12% ప్రత్యేక రిజర్వేషన్ల అమలు,బి.సి.లకు విద్య, ఉద్యోగాలలో కూడా 34% రిజర్వేషన్ల అమలు,కాపులు మినహా ఇతర పేద ఓ.సి.లకు ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ల కొనసాగింపు అంశాలపై కూటమి ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలి అని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న శాసనసభ, శాసనమండలి సమావేశాలలో మూడు అంశాలపై వారి వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వం తల్లిదండ్రుల పాత్ర పోషించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సమధర్మాన్ని, సమన్యాయాన్ని, సహజన్యాయాన్ని, సామాజికన్యాయాన్ని పాటించాలన్నారు. ఎవరెంతో వారికంత, మేమెంతో మాకంత అనే సూత్రాల ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు అందరికీ సమానంగా కల్పించాలన్నారు. బి.సి.లకు గాని ఇతర ఓ.సి.లకు గాని ఇబ్బంది లేకుండా కాపు, తెలగా,బలిజ, ఒంటరి సామాజిక వర్గాలవారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలోనూ, స్థానిక సంస్థలలోనూ, నామినేటెడ్ పోస్టులలోనూ, నామినేటెడ్ వర్కులలోనూ జనాభా ప్రాతిపదికగా 12% ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మా జనాభా ప్రకారం మాకు ఎంతమాత్రం న్యాయం జరగడం లేదన్నారు. జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం పారదర్శకమైన గణాంకాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపది కగా మా వాటా మాకు ఇవ్వాలన్నదే అన్నారు. బి.సి.లకు స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులు, నామినేటెడ్ వర్కులలోనే కాదు, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలలో కూడా 34% రిజర్వేషన్లు అమలు చేయాలి.కాపులు మినహా ఇతర పేద ఓ.సి.లు బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య, వెలమ, కమ్మ, రెడ్డి తదితరుల లోని పేదలకు ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లు కొనసాగిస్తే అందరికీ సమన్యాయం, సామాజికన్యాయం జరుగుతుందన్నారు.బి.సి.లకు స్థానిక సంస్థలలోనూ, నామినేటెడ్ పోస్టులలోనూ, నామినేటెడ్ వర్కులలోనూ 34% రిజర్వేషన్లు సాధ్యమైనప్పుడు కాపు, తెలగ, బలిజ, ఒంటరిలకు జనాభా ప్రాతిపదికగా 12% ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేయడానికి ఇబ్బంది ఏమిటి అని ప్రశ్నించారు.ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకోతే ప్రత్యక్షకార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్స్ జానపాముల నాగబాబు, బోడపాటి పెదబాబు, కాకిలేటి హరనాథ్, సోషల్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జంగాల సింగరయ్య యాదవ్, వలవల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసిఏ నూతన ప్రధాన కోచ్ గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ గ్యారీ స్టీడ్

విదేశి కోచ్ ను నియమించిన తొలి అసోసియేషన్‌గా ఘనత సాధించిన ఏసీఏ

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ రాబోయే రంజీ క్రికెట్ సీజన్ 2025-26 కు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన న్యూజిలాండ్ క్రికెట్ కోచ్ ,మాజీ క్రికెటర్ గ్యారీ స్టీడ్ ను సీనియర్ పురుషుల జట్టుకు ప్రధాన కోచ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ అసోసియేషన్ విదేశి క్రికెటర్ ను కోచ్ గా నియమించడం ఇదే ప్రథమం. రాష్ట్రంలో క్రికెట్ ను ప్రోత్సహించే క్రమంలో నైపుణ్యమైన శిక్షణను అందించి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లో రాష్ట్ర క్రికెట్ ప్లేయర్స్ కు స్థానం దక్కాలన్న ధ్యేయంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఈ నియామకాన్ని చేపట్టిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల న్యూజిలాండ్ క్రికెట్ జట్టుతో తన పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం ఆయనను ఏసీఏ ప్రధాన కోచ్ గా నియమించింది.గ్యారీ స్టీడ్ వ్యూహాత్మక చతురత అన్ని ఫార్మాట్లలో అద్భుత పనితీరు ట్రాక్ రికార్డు ను కలిగి ఉన్నడని , ఆయన నాయకత్వం ఏసీఏ క్రికెట్ ప్లేయర్స్ లో పోటీతత్వాన్ని పెంచుతుందని శ్రేష్ఠత, వృత్తి నైపుణ్యం అట్టడుగు స్థాయి అభివృద్ధికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు.అలాగే ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సనా సతీష్ బాబు నూతన కోచ్ నియామకం తో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు మరింత రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏసీఏ గౌరవ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ "గ్యారీ స్టెడ్ కేవలం కోచ్ మాత్రమే కాదు - అతను సంస్కృతిని నిర్మించేవాడు. ప్రతిభ అభివృద్ధి, వ్యూహాత్మక నిర్ణయాలు, కార్యాచరణ క్రమశిక్షణలో స్థాయిని పెంచాలనే ఏసీఏ ఉద్దేశ్యాన్ని ఆయన రాక సూచిస్తుంది. ఆయనను జట్టులోకి తీసుకోవడం పట్ల ఏసీఏ చాలా సంతోషంగా ఉంది ఆయన మార్గదర్శకత్వం మా ఆటగాళ్లకు కోచ్‌లకు స్ఫూర్తినిస్తుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు . ఏసీఏ కార్యదర్శి సనా సతీష్ బాబు మాట్లాడుతూ "గ్యారీ నియామకం ఆంధ్ర క్రికెట్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. అతని ప్రపంచ అనుభవం మరియు విలువలు సమగ్రత, పనితీరు మరియు సమగ్రతలో పాతుకుపోయిన వారసత్వాన్ని నిర్మించాలనే ఏసీఏ దార్శనికతకు సరిగ్గా సరిపోతాయి. మేము ఆయనను మా క్రికెట్ కుటుంబానికి హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము రాబోయే సీజన్ కోసం ఎదురు చూస్తున్నామని అన్నరు. గ్యారీ స్టీడ్ - ప్రధాన కోచ్ మాట్లాడుతూ "2025%-%26 సీజన్‌లో సీనియర్ పురుషుల జట్టుకు ప్రధాన కోచ్‌గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో చేరడం నాకు గౌరవంగా ఉంది. ఇక్కడ క్రికెట్ పట్ల మక్కువ స్పష్టంగా కనిపిస్తుంది , వారసత్వం , అభివృద్ధి పట్ల ఏసీఏ యొక్క నిబద్ధత నాలో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. హృదయపూర్వకంగా ఉద్దేశ్యంతో పోటీపడే జట్టును నిర్మించడానికి ఆటగాళ్ళు, సహాయక సిబ్బంది నాయకత్వంతో దగ్గరగా పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను."అన్నారు.

క్రికెటర్ ఎం.ఎస్.ఆర్. మూర్తి సేవలు చిరస్మరణీయం

ఎం.ఎస్.ఆర్. మూర్తి మృతికి సంతాపం తెలిపిన ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్ బాబు



విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు చెందిన క్రికెటర్, లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ మాజీ ఆంధ్రా రంజీ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ఆర్. మూర్తి (73) మృతి పై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపి సానా సతీష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ క్రికెట్ రంగంలో తీరని లోటని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ లో నివాసం వుంటున్న ఎం.ఎస్.ఆర్. మూర్తి వయోభారం కారణంగా శుక్రవారం (సెప్టెంబర్ 12వ తేదీ) మృతి చెందారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుకుంటూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఏసీఏ తరపున ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),రాజ్యసభ ఎంపి సానా సతీష్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేయటంతోపాటు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి తను చదువుకునే సమయంలో హైదరాబాదు స్కూల్స్, సౌత్ జోన్ స్కూల్స్, హైదరాబాద్ జూనియర్స్ తరఫున మెరుగైన ప్రదర్శన చేసి, ప్రతిభను నిరూపించారన్నారు.. అనంతరం కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో చేరి, జేఎన్‌టియు కళాశాలలకు కెప్టెన్‌గా కొనసాగుతూ, సౌత్ జోన్ యూనివర్సిటీ జట్టును కూడా ప్రాతినిధ్యం వహించారని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తరువాత ఈసీఐఎల్ సంస్థలో ఉద్యోగం చేస్తూ , హైదరాబాదు లీగ్ మ్యాచ్‌లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ తర్వాత ఆయన స్వంత వ్యాపారాన్ని ప్రారంభించి, క్రికెట్ కు అంకితమై ఎనలేని సేవలు చేశారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆంధ్రా రంజీ మ్యాచ్ లో అగ్రశ్రేణి ఆటగాడిగా మంచి గుర్తింపు పొందిన ఎం.ఎస్.ఆర్. మూర్తి నేటితరం క్రీడాకారులకు ఆదర్శమన్నారు.